క్లుప్తంగా

నేటి ప్రజావాణికి కలెక్టర్

రఘునాథపాలెం: రఘునాథపాలెం తహసీల్దార్ కార్యాలయంలో నేడు(సోమవారం) ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ హాజరు అవుతున్నట్లు తహసీల్దార్ విల్సన్‌బెన్నీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదుదారులు వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

ఎల్‌ఓసీల అందజేత



ఎల్‌ఓసీ అందిస్తున్న దృశ్యం

రఘునాథపాలెం: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సిఫారసు మేరకు మండలంలోని వేపకుంట్ల, చెర్వుకొమ్ముతండా గ్రామాలకు చెందిన పలువురు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎం రిలీఫ్ ఎల్‌ఓసీలను ఆదివారం మాజీ సర్పంచ్ రెమల్లె రమేష్, మాజీ ఎంపీటీసీ రెంటాల ధానయ్య ఆధ్వర్యాన లబ్ధిదారులకు అందించారు. ఇందులో చిర్రా వెంకటేశ్వర్లుకు రూ.50 వేలు, బానోత్ గోర్యకు రూ.55వేలు, కూరపాటి కృష్ణయ్యకు రూ.47,500, మాలోత్ మల్లకు రూ.24 వేలు, బాషకు రూ.43 వేల చెక్కులు అందించినట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చేవగాని రామారావు, బానోత్ వెంకా, గునగంటి రామారావు, దార శ్రీకృష్ణ, దారదాసు ప్రకాష్ రవి, అయిల సురేష్, పొట్లపల్లి శ్రీనివాసరావు తదితర పాల్గొన్నారు.

రక్షక భటులకు రక్షాబంధన్



రాఖీ కడుతున్న విద్యార్థినులు

ఖమ్మంసహకారనగర్: నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లోని పోలీసులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పేర్కొన్నారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లోని సీఐ గోపాలకృష్ణ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సీఆర్‌ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, శ్రీదేవి, క్యాంపస్ ఇన్‌చార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడ్మిషన్లకు ఆహ్వానం

తిరుమలాయపాలెం: మండలంలోని సుబ్లేడు క్రాస్ రోడ్డు వద్ద గల గిరిజన గురుకులంలోని ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూప్స్‌లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆదివారం ఒక ప్రకటలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని కళాశాలకు రావాల్సిందిగా కోరారు.

నివాళి..

ఖమ్మంరూరల్: మండలంలోని మంగళగూడెంకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కన్నేటి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాధు రమేష్‌రెడ్డి ఆదివారం మృతుడి వెంకన్న చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు మల్లారెడ్డి, చంద్రశేఖర్, కిషన్‌రావు, వెంకన్న, అనిల్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మిస్టర్ బచ్చన్
వినోద	ఆయ్..
సాయిరాం	తంగలాన్
ఆదిత్య	కమిటీ కుర్రోళ్లు
శ్రీనివాస	డబుల్ ఇస్మార్ట్
సీఎస్ సినీ గెలాక్సి	డబుల్ ఇస్మార్ట్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	4
వంకాయ	36		20
బెండకాయ	24	పాలకూర	3
పచ్చిమిర్చి	34		20
కాకర	36	చుక్కకూర	3
బోడ కాకర	180		20
బీర	36	తోటకూర	3
దొండ	30		20
పొట్లకాయ	40	గోంగూర	5
చిక్కుడు	40		20
గోరుచిక్కుడు	36	మెంతికూర	2
క్యాబేజీ	26		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	40		30
చామగడ్డ	44	పుదీన	1
క్యారెట్	50		25
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

ఎందుకింత నిర్లక్ష్యం..!

బైపాస్ నుంచి ఎఫ్‌సీఐ గోదాం రోడ్డులో పొంచి ఉన్న ప్రమాదం

- రోడ్డు పక్కనే ఉన్న ప్రమాదకర లోయ
- ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయని వైనం
- రాత్రి వేళ అదుపు తప్పే అవకాశం
- భయాందోళనలో ప్రయాణికులు
- పట్టించుకోని పాలకులు



రోడ్డు పక్కనే ఉన్న లోతైన ప్రాంతంలో పెరిగిన చెట్లు, పిచ్చి మొక్కలు

ఖమ్మంక్రైం: రాపర్తినగర్ బైపాస్ బ్రిడ్జి నుంచి ఎఫ్‌సీఐ గోదాం వరకు వెళ్లే రహదారిలో పెను ప్రమాదం పొంచి ఉంది. బ్రిడ్జి దాటిన దగ్గర నుంచి యూ టర్న్ తీసుకుని ఎఫ్‌సీఐ గోదాం వరకు వచ్చే రోడ్డులో ఏళ్ల తరబడిగా పెద్ద లోయ ఉంది. బైపాస్ గుండా వచ్చే లారీలు నేరుగా కరుణగిరి ప్రాంతం నుంచి ఏదులాపురం క్రాస్‌రోడ్డు వరకు వెళ్తుండడంతో ఇబ్బంది లేదు.. కానీ బైపాస్ రోడ్డులో నూతన బస్టాండ్ ఏర్పడిన దగ్గర నుంచి హైదరాబాద్, వరంగల్, కోదాడ, మహబూబాబాద్ వైపు వెళ్లే అన్ని రకాల ఆర్టీసీకి చెందిన గరుడా దగ్గర నుంచి ఎక్స్‌ప్రెస్‌ల వరకు ఈ మార్గంలోనే యూటర్న్ తీసుకొని కాల్వొడ్డుకు వెళ్తుంటాయి. అయితే బ్రిడ్జి దాటగానే ఎడమవైపు లోతైన ప్రాంతం కొద్ది దూరం వరకు ఉంటుండగా.. ముఖ్యంగా బస్‌లు యూ టర్న్ తీసుకునే సమయాన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

అదుపుతప్పితే అంతే..

ఒకవేళ బస్ డ్రైవర్ వేగంగా వచ్చి ఆ లోతైన ప్రాంతం వద్ద యూ టర్న్ తీసుకునేటప్పుడు అజాగ్రత్తగా ఉంటే భారీ ప్రమాదం జరగడంతో పాటు ప్రాణనష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తెల్లవారు జామున సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే బస్సులు ఎక్కువగా తిరుగుతుండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. దీనికి తోడు నగరంలోని పలు స్కూల్ బస్సులతో పాటు కాల్వొడ్డు ప్రాంతానికి వచ్చే ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలు సైతం ఈ రోడ్డు మార్గం ద్వారానే వస్తుండడంతో ఎప్పుడు రద్దీగా మారుతోంది. దీంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

ఇనుప గ్రిల్స్ కరువు..

బైపాస్ బ్రిడ్జి దాటిన దగ్గర నుంచి ఎడమ వైపు ఉన్న ఎఫ్‌సీఐ గోదాం వరకు ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయలేదు. ఏళ్లుగా ఇది ఇలాగే ఉండడంతో యూ టర్న్ తీసుకునే సమయాన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో లోతైన ప్రదేశం ముగిసే వరకు కచ్చితంగా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఇలా చేస్తే వాహనాలు అదుపు తప్పినా ఇనుప గ్రిల్స్‌ను ఢీకొని లోయలో పడే అవకాశం తక్కువగా ఉంటుంది.

పట్టించుకోని అధికారులు..

బైపాస్‌లో పొంచి ఉన్న ఏళ్ల నాటి సమస్యకు తెరపడడం లేదు. నిత్యం ఈ మార్గంలో పోలీస్, ఆర్‌అండ్‌బీ, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయాణం చేస్తున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకుని వెంటనే ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలని, ప్రయాణికులకు పొంచి ఉన్న ముప్పును అరికట్టాలని కోరుతున్నారు.

వైద్య విద్యార్థిని మృతిపై నిరసన

గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (జీఐఓ) పట్టణ శాఖ ఆధ్వర్యాన ర్యాలీ..



గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యాన ర్యాలీ

ఖమ్మంమామిళ్లగూడెం: కోల్‌కతాలో వైద్య విద్యార్థిని అత్యాచారం, హత్య ఘటనపై గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (జీఐఓ) పట్టణ శాఖ ఆధ్వర్యాన ఆదివారం నగరంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రీజనల్ ఆర్గనైజర్ హఫ్సా మేహ్విస్ మాట్లాడుతూ.. సభ్య సమాజ తలదించుకునేలా చేసిన దోషులను నడిరోడ్డుపై ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సీమా నాజీవీన్, క్యాంపస్ ఆర్గనైజర్ షిఫ్రా, ఆస్కియ ఆసఫ్, హలీమా, హఫ్సా సాధియ, నాహియా, అఫ్రీన్, అమ్రీన్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హత్య ఘటనపై జిల్లా బార్ అసోసియేషన్ ఖండించింది. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరేళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రస్తుతం డాక్టర్లు చేస్తున్న విధుల బహిష్కరణ, ర్యాలీకి తాము పూర్తి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. త్వరలో తమ బృందం ఆధ్వర్యాన కోలకత్తా వెళ్లి బాధితురాలి తల్లిదండ్రులను కలవనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్యదర్శి తాళూరి దిలీప్‌చౌదరి, న్యాయవాద పరిషత్ ఖమ్మం సుగ్గల వెంకటేశ్వరగుప్త, సహస్ర వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ పసుపులేటి శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రుద్రాక్ష దుర్గారవి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యాన దిష్టిబొమ్మ దహనం..



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: వైద్య విద్యార్థినిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం ఖమ్మంలో సీపీఎం ఆధ్వర్యాన దిష్టిబొమ్మ దహనం చేశారు. నిందితులను కాపాడడానికి ఆనవాళ్లు లేకుండా చేయడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. న్యాయం కోసం ఆందోళన చేస్తున్న వారిపై, ఆస్పత్రిపై గూండాలు దాడులకు పాల్పడుతున్నా.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ కేసుతో సంబంధం ఉన్న నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు ఎం.సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, బండారు రమేష్, నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, నాదెండ్ల శ్రీనివాస్, శివన్నారాయణ, వల్లూరుపల్లి లక్ష్మీనారాయణ, వెంకన్నబాబు, రమేష్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

20న అఖిలపక్షం ఆధ్వర్యాన ధర్నా

కామేపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం రైతు రుణమాఫీ చేయలేదని, ఎన్నో షరతులు విధించడంతో చాలామంది రైతులకు అన్యాయం జరిగిందని కామేపల్లి అఖిలపక్ష నాయకులు విమర్శించారు. రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యాన రేపు(మంగళవారం) తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ధర్నా చేయనున్నట్లు ఆదివారం తెలిపారు. అర్హత ఉండి రుణమాఫీ కానీ ప్రతీ రైతు ధర్నాకు హాజరుకావాలని పిలుపుఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు దుగ్గి కృష్ణ, యింజం నాగభూషణం, అజ్మీరా రాజునాయక్, ఏపూరి లతాదేవి, భాగం రంగారావు, భూక్యా శ్రీను, మల్లెంపాటి శ్రీనివాసరావు, అంతోటి అచ్చయ్య, ఎస్‌వీ.రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీలో చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

నేలకొండపల్లి: రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు రచ్చా నరసింహారావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా లేదని ఇప్పటి వరకు జాప్యం చేసుకుంటూ రావడంతో పాటు చిన్న చిన్న సాంకేతిక కారణాల చూపుతూ రుణమాఫీ చేయకపోవడం దారుణమన్నారు. రుణమాఫీని సంపూర్ణంగా చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, వారికి జరిగిన నష్టాన్ని నివారించేందుకు కాంగ్రెస్ ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

బహుజన విప్లవవీరుడు సర్వాయి పాపన్న



నేలకొండపల్లి: నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

నేలకొండపల్లి: బహుజన విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్న బీసీ సంఘం జిల్లా నాయకుడు జెర్రిపోతుల సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన రాజ్యం కోసం పోరాడిన యోధుడు అని, పాపన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, అనంత సత్యనారాయణ, కాసాని లింగయ్య, తాతా హనుమంతరావు, మల్లారపు నరసింహారావు, పొన్నగాని రాంభాస్కర్, హరి సత్యబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు. అలాగే పైనంపల్లిలో జరిగిన కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మారగాని వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, మారగాని రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వార్యన..

ఖమ్మం మామిళ్లగూడెం: సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యాన ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి విద్యావేత్త ఎండీ అసద్ పూలమాలలు వేసి నివాళులర్పించి, పాపన్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భద్రూ నాయక్, నాగయ్య, నజీమా, ఉపేంద్రబాయి, రవి, శ్రీనివాస్‌నాయక్, వెంకటనారాయణ, నాగేశ్వరరావు, కోటేశ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లిలో..

కామేపల్లి: తెలంగాణ తొలి బహుజన చక్రవర్తిగా చరిత్ర కెక్కిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని గౌడ సంఘం మండల ఉపాధ్యక్షుడు మట్ట ఉప్పలయ్య ఆధ్వర్యాన మండల కేంద్రంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బంధం శ్రీనివాసరావు, కేశగాని నాగయ్య, జజ్జురి సత్యనారాయణ, అనగాని అప్పయ్య, పూజల శివకృష్ణ, దొంతు వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

కూసుమంచి: కూసుమంచి మండల పరిషత్ కార్యాలయంలో పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పోరాటాలను గుర్తుచేసుకుని ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.



ఖమ్మం మామిళ్లగూడెం: ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..



కామేపల్లి: నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



కూసుమంచి: ఎంపీడీఓ కార్యాలయంలో..

భక్తిశ్రద్ధలతో శ్రావణ బోనాలు



ఖమ్మంమయూరిసెంటర్: 57వ డివిజన్ వడ్డెర కాలనీలో బోనం ఎత్తుకున్న కార్పొరేటర్ శ్రీవిద్య

శ్రావణ ఆదివారాన్ని పురస్కరించుకుని భక్తులు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలందరూ బోనాలు ఎత్తుకుని మేళతాళాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామ దేవతల ఆలయాల వద్దకు చేరుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. కోళ్లు, పొట్టేళ్లను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో గ్రామాలు, పట్టణాల్లో ఆధ్యాత్మికతతో పాటు పండుగ వాతావరణం నెలకొంది. – సాక్షినెట్‌వర్క్



కామేపల్లి: ముచ్చర్లలో బోనాలతో వస్తున్న మహిళలు



కూసుమంచి: గట్టుసింగారంలో బోనాల పండుగలో పాల్గొన్న గ్రామస్తులు



ఖమ్మం మామిళ్లగూడెం: జూబ్లిపుర, సారథినగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యాన బోనాలు



ఖమ్మంఅర్బన్: వరదయ్యనగర్‌లోని మైసమ్మ గుడి వద్ద మొక్కులు చెల్లించుకున్న భక్తులు

4వ డివిజన్‌లో ఘనంగా తీజ్ వేడుకలు

రఘునాథపాలెం: నగరంలోని 4వ డివిజన్ పాండురంగాపురంలో ఆదివారం తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు సంప్రదాయ పద్ధతుల్లో తమ ఆరాధ్య దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకలో యువత ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. గిరిజనులు కుటుంబసభ్యులతో పాటు వారి బంధుమిత్రుల రాకతో డివిజన్‌లో సందడి వాతావరణం నెలకొంది.



వేడుకలో పాల్గొన్న యువత

ప్రవక్త బోధనలు అనుసరణీయం

ఖమ్మం మామిళ్లగూడెం: మహ్మద్‌ప్రవక్త బోధనలు అనుసరించి, అందుకు అనుగుణంగా నడవాలని బెంగుళూరుకు చెందిన ఇమామే ఖతిబ్‌మజ్జిదే ఇఫారుఖ్, మౌలానా పీఎం ముజమ్మిల్ అన్నారు. ఆదివారం ఖమ్మం నిజాంపేట మసీదులో నిర్వహించిన ఇస్లాం ధార్మిక సభలో వారు పాల్గొని ప్రసంగించారు. నేడు విశ్వాసిగా ఉండటం చాలెంజ్ లాంటిదేనని, కొందరు కొన్ని విషయాల్లో ఇస్లాం ధర్మాన్ని పాటిస్తున్నట్లుగా చాటుకుంటున్నారని, నిజానికి నమాజు ద్వారా తన ఎదుట విశ్వాసి తలవంచమని సూచిస్తే చాలామంది తమ తలలను ఇతరుల పాదాల చెంత పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవక్తను అనుసరిస్తే మెరుగైన జీవితం ఉందని వారు స్పష్టం చేశారు. నిజాంపేట మజీద్ ఇమామ్ ముఫ్తీ అల్లా ఉద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మౌలానా ముఫ్తీ రవూఫ్‌ఖాన్ ఖాస్మీ, మౌలానా అబ్దుల్ ఘని రాశాది, ఆలిం ఎండీ జవ్వాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇమామే ఖతిబ్‌మజ్జిదే ఇఫారుఖ్

నామినేటెడ్ పదవుల్లో రాజేశ్వరపురంపై చిన్నచూపు

నేలకొండపల్లి: నామినేటెడ్ పదవుల్లో రాజేశ్వరపురంపై చిన్నచూపు చూస్తున్నారని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దండా నరసింహారావు ఆరోపించారు. మండలంలోని రాజేశ్వరపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో సాగర్ ఆయకట్టు ఎక్కువగా ఉందని, రైస్ మిల్లు కూడా ఉండడంతో ధాన్యం సేకరణ, ఇతరత్రా సమస్యల పరిష్కారానికి గ్రామానికి ఒక మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాక గ్రామంలో షుగర్ ఫ్యాక్టరీ ఉన్నందున్న చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ పదవిని కూడా గ్రామానికి కేటాయించాలని, ఆత్మా చైర్మన్ లేదా డైరెక్టర్‌ను గ్రామానికి చెందిన వారికి ఇవ్వాలన్నారు. ఇందులో రాజేశ్వరపురంకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు, సీడీసీ మాజీ డైరెక్టర్ వీరెల్లి నాగరాజు, తాటికొండ రవి, దండా సతీష్, షేక్ సొందు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ఆవరణం.. అపరిశుభ్రం!



పిచ్చి మొక్కలు, చెత్తచెదారంతో స్థానిక తహసీల్దార్ కార్యాలయం అపరిశుభ్రంగా మారింది. నిత్యం వివిధ పనులపై వందలాది మంది ప్రజలు, అధికారులు కార్యాలయానికి వస్తుండడంతో ఎక్కడి చెత్త అక్కడే దర్శనమిస్తోంది. దీంతో అవాక్కు అవుతున్నారు. స్వచ్ఛత గురించి ఇక్కడ మరిచిపోవాల్సిందే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. - నేలకొండపల్లి

ప్రశ్నించాల్సిన అధికారి : ఇమ్రాన్, తహసీల్దార్, నేలకొండపల్లి
సెల్ నంబర్ : 96422 09782